## గొప్పవారితో గుసగుసలు

# తిక్కన సోమయాజి

కీ॥ శే॥ శ్రీ వారణాసి శ్రీనివాసరావు

[పెన్నలో స్నానానంతరము శిథిలమై యున్న హరిహర నాథాలయమున కెదుట విభూతి ధారణము చేసి తూర్పు ముఖముగ గూర్చుని యున్న తిక్కన సోమయాజికి సాష్టాంగ నమస్కారము చేసి నేను]

తి: సుఖీభవ! లే, నీ వెవరు?

నే: బ్రాహ్మణ్ణి కృష్ణాతీర వాస్తుణ్ణి. తమ దర్శనం కోసం వచ్చా.

తి: దా, కూర్చో. ఏం పని?

నే: నాకు గొప్పవాళ్లతో మాట్లాడా లని కోరిక.

తి: బాగుంది నాయనా. ఇంటికి రాక పోయినావా?

నే: చిత్తం వెళ్లేవచ్చా. నాకు రహస్యంగా మాట్లాడా లని వుంటుంది అందుకని యిక్కడ ఒంటరిగా వుంటారని వినివచ్చా.

తి: రహస్యా లేమిటోయ్!

నే: తమవంటి వాళ్ళ గురించి రకరకాల మాటలు చెప్పుకుంటుంది లోకం. అవన్నీ పరిశీలించి నిగ్గు తేల్చడం లేక విహ్వలమవుతున్నా.

తి: (చిరునవ్వు నవ్వుతూ, ఘనంగా తల పంకిస్తూ మాట్లాడుతారు) లోకం చెప్పేది యెప్పుడూ విపరీతమే. దానికి నెరస లేదు. లోకంలో మంచి అభిప్రాయ మంచి నెరవేరదు. ఒకళ్ళకి చిక్కని పాలుబోసిన గిన్నె ఎదుట పెడితే దాన్లో విషముందేమో నని అనుమానిస్తుంది. సృష్టిలో నిర్దుష్టమైన విషయముంటదని గ్రహించలేదు. ఎవరో మహాత్ములకు తప్ప యితరులకు వారి యెత్తుకు దగ్గ లోపముంటుంది. ఎంత పెద్ద పేరుంటే అంతకు దగ్గ దేహ్యమైన లోపముంటుంది. ఇవి మనకళ్లకు కనబడవు. నాకు దాపరికం లేదు. ఏదైనా దాచుకోవడం తప్పు నా మతం.

నే: చిత్తం. తమకు గురువు లెవరండి?

తి: ఎవరూ లేరు. ఉంటే గురుకులంలో చెప్పుకోవాలి. నా తండ్రిగారే నాకు పంచకావ్యాలు, కొన్ని శాస్త్రాలు నేర్పారు. మా తాతగారికి మంత్రి పదవికి వెళ్ళేసరికి మహా ప్రేమ. నా పన్నెండో యేడు మొదలు పదిహేడో యేడు వరకు వారి శిక్షణలో పెరిగా. వారి నాకనేక విషయాలు నేర్పారు. ముఖ్యంగా తెలుగు కవిత్వం చెప్పడం నేర్పారు.

నే: వారికి గురువెవరండీ?

తి: ఎవరూ లేరు. అసలు మాయింట వేదాధ్యయనం, శాస్త్రజ్ఞానం, కవిత్వం బహుకాలంగా వున్నాయ్. మాయింట చిన్నవాళ్లుగూడా కవిత్వం చెప్తారు.

నే: చిత్తం అట్లాగే అనుకుంటారు. తిక్కన్నగారి విషయం చెప్పే పద్యాలు మేమిప్పటికీ చదువుకుంటుంటామండీ.

తి: (సృష్టియేకాగ్రంజేసి తూర్పుమాస్తూ) నేనారాత్రి భోజనసమయ మక్కడ్నే వున్నా. ఆ మొనగాడు 'పసులుగా విరిగినవి తిక్కపాలుగా విరిగెగా' అని మా అమ్మగారనేటప్పటికి అలవంటి కన్నీరు కార్చారు. మా కందరికీ జాలేసింది.

నే: ఏమండీ, మీ కాలంలో ఆడాళ్ళుగూడా అంత పౌరుషముండేదండీ?

తి: లాభం. మేమా సినాంటి నీ కాలం ముందు చిన్నకాలాలవాళ్ళకు మళ్ళీ నిలబించేవాండ్లగాం. అన్నింట్లో వాండ్లు మగాళ్ళతో యుద్ధాలు జేసేవాళ్ళుండే వాళ్ళు. తల్లు లవసరమైతే కత్తులుచ్చుకునివాండ్లు.

నే: అయితే ఎంతో కష్టపాటుంటేగాని యుద్ధాల గ్గావలసిన సంస్థరిన మేర్పడదు కదా. వాండ్ల శరీరాలు గట్టిపడి కోమలత్వం నశించేదకాదూ? స్త్రీత్వానికది భంగంకాదూ?

తి: ఎంత వెర్రివాడవోయ్! పరిశ్రమతో కోమలత్వం నశిస్తుందటోయ్? సుప్రసిద్ధులైన క్షత్రియస్త్రీల సంగతి వినలా? వాండ్లుచేసే యుద్ధపరిశ్రమ వారి కోమలత్వాన్ని స్త్రీత్వాన్ని యేంజేయగలిగాయ్. అవి చెడని వ్యాయామముంది. దానివల్ల సంధిబంధాలు స్థిరపడ్డాయి; గాని శరీరం ముదుగెక్కదు. ఇక యుద్ధం జేయా మన్నావ్ ధైర్యస్థైర్యా లనుసరించే విషయం. ఒక్కొక్క పరిబంధానులగ్గూడా వుంటాయా లక్షణాలు.

నే: చిత్తం. మరొకవిషయం. విరాటపర్వంలో తదమరు సెలవిచ్చిన యవతారిక జూస్తే తమకు వ్యాసులవారి మీదున్న గౌరవం నన్నయగారి మీదున్నట్లు తోచదేమండీ?

తి: హరహరా! యెంతమాటన్నావ్! ఎందుకనుకున్నావట్లా? నీ వేనా, యీ కాలంవాండ్లంతా గూడా అట్లాగనుకుంటారా?

నే: అందరిసంగతి నాకు తెలీదు. నాకట్లా తోచింది. వారిమీద, వీరిమీద తమరు వ్రాసిన పద్యాల్జూస్తే అట్లా గనిపించింది.

తి: ఎంత విచారించకుండా అనేసావ్! అసలు వ్యాసమహామునికి నన్నయకు పోల్చడమేమిటి? మహా సముద్రాన్ని చక్కని తటాకాన్ని పోల్చినట్లు. వేదానికన్న సంప్రదాయాలన్నీ అవగాహ జేసుకొని, వాట్లో నిగ్గేర్చి లాగి, వాటిని నాలుగ్గా విభాగించి, అష్టాదశ పురాణాల్ని గూర్చి, యిప్పటికే, యెప్పటికే ప్రపంచమంతా మెచ్చుకునే కవిత్వం జెప్పి; అసమాన యశోధనైశ్వర్యం సంపాదించినాయన ఆయన; అనర్గళ దివ్యధారా సముపేతమైన ఆంధ్ర కవిత్వం జెప్పి భాష ననుశాసించినాయన ఈయన. ఆయనెత్తువేరు ఈనెత్తుయ వేరు అందుకనే వారిని—

"విద్యతం స్తవనీయ భవ్యకవితా
వేశుంతు విజ్ఞానసం
పద్విఖ్యాతుడు సంయమిప్రకరసం
భావ్యానుభావుండు కృ
ష్ణద్వైపాయను మైలోకహితాని
యంబులకాపించె ధ
ర్మాద్వైతస్థితి భారతాఖ్యమగులే
ఖ్యంబై నయామ్నాయముగ్."

అని కీర్తించాం కీరిని.

"ఆదరణీయ సారవిని
ర్భార్గవతి స్ఫురణంబుగల్గి య
ష్టాదశపర్వనిర్వహణ
మై వెలుపొందెడు భారతంబునం
దాది దొడంగి మూడు కృతు
లాంధ్రకవిత్వ విశారదుండు వి
ద్యాదయితుండు నొనర్చె మహి
తాత్ముడు నన్నయభట్టు దక్షతన్"

అని కీర్తించాం. ఏమన్నాం? ఆంధ్ర కవిత్వ విశారదుండు, విద్యాదయితుండు, మహితాత్ముడు దక్షతన్, అన్నాం. విశారదత్వం, విద్యాదయితత్వం, మహితాత్మత్వం, దక్షత,—ఇంతకన్నా కీర్తించ మెట్లా? ఊరికే ఊకదంపు క్రింద ఒక వంద పద్యా లనావ్రాయలేనీ? నీకుంను బ్రహ్మ పనికిరాదన్నేదనా? నీవు వ్యాసుడంతవాడవన్నేదనా? సత్యాభిమాను లెంతుందో అంటుంటారు అన్నది తప్పక కాదు. ఆ నాల్గు విశేషణాలు సామాన్య విశేషణాలు కావు.

నే: అ దేమిటండీ! ఇప్పుడు మాకెక్కడ బడ్తే అక్కడ విశారదులు, విద్యావయితులు, దక్షులు వుంటే?

తి: (నవ్వి) మీకు తాతకే ఏమిటా కారిపోయ్! మాచాత వాగించాల్సింది నీవు. మీ కాలమొక విపరీతకాలం. మాకు మీకు ఒక గొప్ప భేదముంది. మా కాలంవాండ్లం శాశ్వతమైన బిరుదులిస్తాం: మీరు తాత్కాలికమైన బిరుదులిస్తారు. అంటే మేమిచ్చేవి యెప్పటికైనా నిల్చుంటాయ్. మీరు మీకాలానికి పనికొచ్చేవే అంటారు. ఉదాహరణం తీసుకో. మేం వాగనుశాసనుడూ అంటే ఎప్పటికీ అతడే. మీరు సార్వభౌముడు అంటే మీ కాలంలో వుండేవాండ్లలో సని మీ అభిప్రాయ మనుకుంటాం. అది అందర్నీ పరీక్షించి అన రనుకుంటాం.

నే: చిత్తం. అయితే మ తరంవాండ్ల తారతమ్యాలు నిరూపించడానికి బిరుదు లియ్య కూడదండీ?

తి: కూడదంటానికి మే మెవళ్ళం. మేము వద్దంటే మీరు మానుతారా కాబట్టా! ఇవ్వండి యింకా విచారించి ఈరోజు కనీ, యీ గంట కనీ కూడా యివ్వండి. ఎక్కువ ఉత్సాహంతో బిరుదులు వాంఛించే వాండ్లంతా కృషిచేయడాని కవకాశముంటుంది. అడ్డ మొచ్చావ్! విశారదుడుండి. తెల్లోళ్ళ సంపర్కంతో కాలబద్ధలు వ్యవహారంలో కొచ్చాయ్. విద్యావయితత్వాని కెవరూ తర్గవాదంటానికి విశారదాది బిరుదావళి బయల్దేరింది. ఆ బద్ధల్లో గొల్చి పదవులు నిర్ణయిస్తున్నారు. మే మన్న నన్నయా విశారదుడే! మీకో నాయా విశారదుడే! ఏవో కాలాన్ని నవహి.

నే: సరే. ఇంకొక్క విషయం. తమరారణ్యపర్వం పూర్తిచేయకపోయినారా? మొదటుదాన్తోనే యెందు కారంభించారు కాదూ మీరు వ్రాసిన భారతం?

తి: మమ్మల్ని చాలామంచిగాడి రీప్రశ్న. మొదట దాన్తోనే అరంభిద్దా మనుకుని వ్రాస్తూ వ్రాస్తూ వారు పరంపదించిరి. శుభమా అని యెత్తుకోవడమెందుకు, అంతా పూర్తయింతర్వాత దానిపని చూద్దా మనుకున్నాం. పూర్తికాగానే, మా కొక మహారాజకీయం పని తగిలితే అందుకు గ్రామాంతరం వెళ్లివచ్చాం. ఆ రాకపోకలవల్లా, తత్కార్యాంతర నిమగ్నత్వంవల్లా శరీరానికి మనస్సుకూ గలిగిన బడలికవల్ల అనుకున్నట్లు భారతం పని నెరవేర్చ లేకపోయినాం. తర్వాత నీలోకంలో నేమిచేయడానికీ వీల్లే యవస్థ సంభవించింది.

నే: చివరి విషయం అర్థమయిందికాదండి. తమకంత బడలిక దోపించిన ఆ మహాకార్య మేమిటండి?

తి: మా అల్లుడు తిక్కభూపాలుడు, మనుమసిద్ధి రాజ కీయాయన చోళవంశపుడు. దాయాది పోరుకే ఆయన రాజధాని శత్రువుల వశమైంది. మేమంతా కూడా వారితో వలసపోయినట్లు ఉదయగిరి మక్కం చేరాం. ఒకనాటి సభలో పెద్దలంతా ఆలోచించి మమ్మల్ని ఓరుగల్లులో నున్న శ్రీ గణపతిదేవ చక్రవర్తిగారు రాజుగారికిగా పోయి రాయబారం నడిపి తగిన సహాయం తెమ్మన్నారు. అప్పుడు మే మక్కడికి వెళ్లాం. వెళ్ళమన్నామాటే గాని వట్టి రాయబారంతో మా పని పూర్తికాలా. అక్కడ కొన్ని నెల్లున్నాం. రోజూ ఉదయం సాయంత్రం పండిత గోష్ఠి, వివాదాలు, భారతశ్రవణం వాటితో సరిపోయేది. చివరకా సార్వభౌమునకు మాప్రభువు పట్ల దయగలిగి, మేకా బసవన్న అనే వెలమ శూరుని సర్వసేనానిగా కొందరు వెలమ తెగల వారిని రెడ్లను పంపారు. వారు వచ్చి మా రాజ శాత్రవులను నెల్లూరునుండి తరిమి మా రాజును చోళరాజ్యంలో పునః ప్రతిష్ఠజేశారు. ఓరుగంటిలో బడ్డ శ్రమ, తర్వాత పుసవాసం, ఇవన్నీ పెద్దవాణ్ణైన నాకు గుర్వరమై అవతార సమాప్తికి తెచ్చాయ్. అందుకని ఆరణ్యపర్వం పూర్తికాలా.

నే: ఆ రాయబారమా అండీ పాపం చాలా కష్టమై యుండాలి?

తి: నెమ్మదిగా అంటావేం! మాకాలంలో మనస్త సైన్యాలు, విమానాలూ, యేమన్నానా? అంతా భంగిమీదనే పోయి, పోయి, మకాంలు చేసి, చేసి, ప్రాణం విసిగేది.

నే: నిజమే. ఈ సంవత్సరంలో ఒక్కమాట అడుగుతా సెలవిస్తారా? మీ రేదో ఓరుగల్లుగో నైనమతస్థుల్ని నరికించారంటారే?

తి: (చెవులు మూసుకొని) హరహరా! రామరామా. వాదావు నలభైమంది జైన పండితులతో మాకు వాదనాటు వాస్తవమే. దాన్లో మేం గెలిచిన మాట వాస్తవమే. అక్కడట్లా టప్పు చేసికపోయిన అన్యమతావలంబకుల శిరచ్ఛేదం చేసే ఆచార మున్నమాట వాస్తవమే— ఆమాట విని ఓడిపోయినవాండ్లు వాదానికొచ్చే నాడు. గెలుపు కాగానే అది జరిగిపోకుండేమోనని శ్రీవారితో మనవిచేసి వారిని క్షమింపించి దేశాంతరం బోయేట్లు చేశాం.

నే: ఔను తమవంటి మహానీయుల్లాంటి పని యెందుకు చేయిస్తారు!

తి: నీ మహత్తు బంగారంగాను! బ్రాహ్మణ్యం బ్రాహ్మణ్ణి!

నే: నిజం. తమకే వే దాంత మభిమానమండీ?

తి: మేం వ్రాసిన అవతారిక, ఆశ్వాసాంత పద్యాలూ చక్కగా చూచినవారికి అద్వైతమని తెలియకపోదు. మా మతమే అది. ఆమతం మా మనస్సుకిచ్చే శాంతి యితర మతా లియ్యలేవ్. మూలంగా విచారించినా ఏదో వుంటది వుందో లేదో అడ్డ్, తప్పకుండా లేకపోయేది రెండూ పోకపోతే సంతే మామనస్సుకు శాంతి.

నే: అబ్బో. నాకు త్వరగా బోధకాదే! ఎట్లా? (కొంచె మాలోచించి) ఆ కొంచెం.

తి: తెలిసిందంటున్నావా. ఈ వాక్యం మననం చేసుకో "బ్రహ్మ నిత్యం జగన్మిథ్యా జీవో బ్రహ్మైవ నా పరః"


నే: అదాండీ సరే. అనక తమరు భారతం వ్రాయబూనుకోవడానికి రాజమహేంద్రవరం ప్రభువులు నన్నయగారి పద్యాన్నేదో తాటాకు మీద వ్రాయించి పంపారనీ, కొందరు బ్రాహ్మలు దాన్నేమో తీసుకొచ్చి మీ దగ్గరున్నండో వస్తూంటే దాన్నిరోడ్డు చూపించారనీ, దాన్ని చదివి తమరు నోటిలోన్నూ తములం దానిమీద నేమో కృతంజేసారని యేమి టేమిటో అంటారే అదేమిటండీ?

తి: (చిరునవ్వు నవ్వుతూ) నీవు సామాన్యుడవు గావు. ఇదివరకే చమత్కారివన్నాం. అంతేగాదు, గడుసువాడివికూడాను. అందుకా నాయనా రహస్యమన్నావ్? ఇదంతా గ్రంథం చేస్తావుకాబోలే! వే రేం పెట్టావ్?

నే: ఇదివరకే పెట్టానండీ 'గొప్పవాండ్లతో గుసగుస'లని.

తి: సరే! ఇవాళ ప్రొద్దుపోయిందిగాని రేపు రా అదంతా చెప్తా.

నే: చిత్తం సెలవు! (నిష్క్రమణము)




Patent Medicine } SISUPOSHANI { Registered Trade Mark.
WHOLE CARTON & DESIGN REGD
వ్యాధి చిహ్నములు ఏమున్నానరే మీబిడ్డల ఆరోగ్యము దివ్యమైన, శిశుపోషణి టానిక్ సహజసిద్ధమైన ఎముకపుష్టిని, ఆరోగ్యకరమైన దేహ దార్ఢ్యమును మీపిల్లలకు సమకూర్చుచున్నది.

Diarrhoea due to Indigestion —[1] "శిశుపోషణి" అజీర్ణవిరేచనములకును [తెల్లని విరోచనములు] పళ్లు మొలచునప్పుడు వచ్చు అతిసార విరేచనములకును — వాము ద్రావకము కొంచము చేర్చి దినమునకు 2 లేక 3 పూటలు యిచ్చిన 4 దినములలో చక్కపరుచును.

Vomitings —[2] పాలు అరగక వాంతులుగామారి, పాలు కక్కుకొను పిల్లలకు, తల్లిపాలచేగాని, ఆవుపాలచేగాని, శిశుపోషణి దినమునకు 2 లేక 3 పర్యాయములు వాడిన తక్షణమే, పాలు కక్కుకొనుట, (లేక వాంతులు) నిలిచిపోవును.

Convulsion —[3] పిల్లలకు వాయువు అప్పుడప్పుడు కలుగుచుండిన, వాయువు తవపడిన దినము మొదలు 30 దినములు వరుసగా ప్రొద్దున, సాయంత్రము ఆవుపాలచేగాని తల్లిపాలచేగాని శిశుపోషణి వాడిన వాయువురాకుండును.

Rockets —[4] పిల్లలు ఎముకలు మోసుకొని కృశించిన వారికి పొద్దున సాయంత్రము పాలచేయిచ్చిన దృఢకాయులు అగుదురు.

Rectifies calls of Nature —[5] శిశుపోషణి పిల్లలు మూత్రము సరిగా చేయకున్నను, భేది సక్రమముగా కాకున్నను క్రమపరచి ఆరోగ్యవంతులనుగా చేయును.

60 డోసులు పాకెట్లుగల పెట్టె రు. 3-12-0 అందరి కెమిస్టుల యొద్దను దొరుకును లేదా V K P WORKS, KURNOOL కు వ్రాయవలెను.

బలహీనులను
బలవంతులనుగా చేయును.
వివరములకు:
భిషక్ శిరోమణి పండిత
వి. కృష్ణమాచార్యులు, L. A. M. & S.
కర్నూలు.

## గొప్పవారితో గుసగుసలు

# తిక్కన సోమయాజి

కీ॥ శే॥ శ్రీ వారణాసి శ్రీనివాసరావు

2

[వెనుక విధానంలోనే తిక్కన సోమయాజి; సాష్టాంగ ప్రమాణం చేస్తూ నేను.]

తి: దీర్ఘాయుష్మాన్! (నవ్వి) నువ్వువదలి పెట్టలేదే?

నే: చిత్తం! భారతరచన ప్రస్తావనలో ఉన్నాం. ఇవాళ చెప్తానన్నారు.

తి: బాగుంది. చెప్తాబట్టు: నన్నయభట్టు భారతంపూర్తి చెయ్యకుండా పరంపదించారు. అయ్యో! యింతపని సంకల్పించుకుంటిమే,పూర్తి చేసే దెట్లాగునని చళుక్యప్రభువు వారి పద్యాల్లో వారిశైలి యిట్టిదని చెప్పదగినదా నొక్కదాన్ని ఒక తాటాకుమీద వ్రాయించి యిద్దరు బ్రాహ్మణుల కిచ్చి ప్రతి సంస్థానానికి పోయి యందరిరాజులకు "అయ్యా, మేము చళుక్యరాజాశ్రితులము ఈ పద్యం శ్రీ నన్నయభట్టు వ్రాసిన భారతం లోది. వారు కాలధర్మమొందారు. తమ యాస్థానంలో నిట్లాటికవిత్వం చెప్పగలమన్నవా రుంటే వారిని వారి యొద్దకు పంపమని తమతో మనవి చేయమన్నారని మనవి చేయమన్నారు." అని కట్టుదిట్టంచేసి పంపారట. వారెక్కడికెళ్లినా "అబ్బో! యిట్లాటికవిత్వం మేము చెప్పలే"మని యందలివారన్నారట. తిరిగి తిరిగి వారు నెల్లూరొచ్చి మారాజుగార్తో మనవి చేసారట. వారు "మా మామ (నన్నట్లాపిల్చేవారు) ఉన్నాడు ఆయనైతే చేయగల్డు" అని ఒక భటుణ్ణిచ్చి వాండ్లనుమాదగ్గరకు బంపారు. మేమప్పుడింట్లో నుండి అప్పుడె బయటికొస్తున్నాం.

నే: తాంబూలం నములుతూ.

తి: (ఫక్కున నవ్వి) ఔరా! ఆ!-తాంబూలం నములుతూ కుమ్మరి గుర్నాధుడింట్లోంచి— ఇప్పుడు సంతోషంగావుందా! అబ్బబ్బా, మీ కాలంవాండ్లంతా...

నే: చిత్తం, అడ్డమొచ్చా క్షమించండి. కథ కానీండి. తర్వాత మాకాలం సంగ తెత్తుదురు గాని.

తి: (చిరునవ్వుతో) సరే, పద్యం గట్టిగా చదివినాం. ఆహా! అని నోరూరేటప్పటి కా తాటాక్కు తాంబూలపు కగ్గైంది.

నే: దాన్నాబ్రాహ్మలు ఆ కవిత్వానికి మెరుగు పెట్టడంగా భావించివెళ్లారు.

తి: అట! తర్వాత మమ్మల్ని తమ యాస్థానానికి పంపమని మాధోరగారికి రాయభారం చేసారు. వారు మమ్మల్ని పిలిపించి 'మామా' వెళ్తావా' అన్నారు. దానికి మేమన్నాం, "స్వామీ, ఎంతకాలన్నుండో మావాండ్లంతా తమ ర్నాశ్రయించుకుని వున్నారు. నేనూ పుట్టినప్పట్నుండి మీ సొమ్మే తిన్నాను. ఇప్పుడింకొకచోటికి పోవడమెందుకు? చళుక్య ప్రభువునకు గావలసింది భారతపూరణంగదా! అదిక్కడ్నుంచే చేస్తా"మన్నాం. అయితే ముహూర్తం పెట్టించు మొదలెట్టడానికన్నారు మనుమసిద్ధిరాజు. మేమన్నాం "అయ్యా, భారతాంధ్రీకరణం మహాపవిత్రకార్యం. మేము కొన్ని కారణాలవల్ల పెడదార్నిపడ్డాం. ఆ పాప పరిహారానికి యజ్ఞంజేసి సోమయాజినైతేగాని పూనుకో"మని. సరేనని యజ్ఞం చేయించారు ప్రభువులు. తర్వాత నట్లా పూర్తిచేసాం.

నే: అదాండీ! తమ అసిధారావ్రతవదంతి కూడా నిజమేనాండి?

తి: ఆ నిజమే. నిష్ఠకుదోడు నియమ ముంటే బాగుంటుందని మాగుర్నాధుణ్ణి...


నే: (ఆశ్చర్యపడ్డట్టు)మా గుర్నాధుడంటే!

తి: అబ్బబ్బా, అంతా విప్పితేగాని వూరుకోవుగా, (చిరునవ్వుతో) మా గుర్నాధుణ్ణే, దాని కొడుకునే, చిన్నప్పటినుంచీ దగ్గర విద్దేర్పిన గుర్నాధుణ్ణే రప్పించి, తెరగట్టి, తెర చాటున కూర్చోమని, ప్రక్కన కత్తినిబెట్టి "ఒరేవ్ నే నిక భారతాన్నాశువుగా జెప్తా. మా నాల్క తడబడితే యీకత్తితో మానాల్క కొయ్యి. నీ చేయి తడబడితే దాంతో నీచెయ్యి తెగేస్తా" మని చెప్పాం. చిత్తం అని కూర్చున్నాడు. అట్లా ఆరంభించి ముగించా; లేక పోతే అంత గ్రంథమెట్లా పూర్తయ్యేది?

నే: ఔనండీ! మేమంతా యిప్పటికీ ఆశ్చర్యపోతుంటాం తిక్కనగారెంత కష్టకార్యం చేశారాయని. అయితే తెలీ కడుగుతా, చెప్తాండి లేఖకుడిచేత వ్రాయించడం కంటె తమరే వ్రాస్తే యెక్కువ బాగుండేదేమో? ఇంకా మంచిరచన వెల్వడేదేమో?

తి: అది భ్రాంతోయ్. అయినా ఆవిషయం వ్యక్తిగతం. కొందరి కాశువు చెప్పేటప్పుడే ఆలోచన బాగా అమర్తుంది. నా అనుభవ మది.

నే: ఇక కవిత్వ విషయం —



పశ్చిమబెంగాల్ గవర్నర్ సి. రాజగోపాలాచారిగారికి మద్రాసు కార్పొరేషన్ ఇటీవల పౌరసన్మానం జరిపినప్పటి చిత్రం.

తి: కవిత్వ విషయ మేమిటి?!

నే: కవిత్వమంటే యేమిటి? అదెట్లా వుండాలి?

తి: (ఆశ్చర్యంతో) కవిత్వమంటే యేమిటి? అదెట్లావుడాలి? ఓర్నీ...మొత్తానికి సామాన్యుడవు కావ్! నీ పుణ్యమాఅని, తీపంటే నేమిటి? పులుపంటే నేమి టన్నావు కావు! విను, చెప్తా విను—కవిత్వమంటే కవిత్వం; అది కవిత్వంలాగుండాలి.

నే: (విస్తుబోయి)అదేమిటండీ అట్లాగన్నారు! కవిత్వమంటే యిది, అది యిట్లాగుండాలి అని అనేకమంది కవులు విమర్శకులు పడరాస్తే!

తి: పడరాసారూ? వ్రాసి బోర్లబడ్డారు. నీ పడరాసారు సరిపోయిందా? కవిత్వ మంటే నేమిటో యెవడు చెప్పగలడు? చెప్పడం సాహసం. అందుకనే తీపంటే యేమిటి, పులుపంటే నేమిటన్నాం. వాటితోబాటు కవిత్వ మనుభవవేద్యంగాని, వర్ణించదగింది కాదు. కవిత్వమెక్కళ్లేదు—అదో ఆ కనబడే గడ్డిపోచలో, జాజ్వల్యమానంగా వెలుగుతున్న సూర్యబింబంలో, నేడమావాస్యకాబోలు, రాత్రికి రాబోయే అంధకారంలో-అన్నిట్లోవుంది. దాన్ని చూడదగ్గ శక్తివున్నవాడే కవి. దానికి తగ్గ సొగసులుగల పదజాలం ఇమిడిస్తే కవిత్వమంటూరు, లేకుంటే చిత్రకళంటూరు, ఇంకా యింకా అంటూరు. అయితే, యిట్లా గట్లా గుండాలని వ్రాసినవాండ్లంతా మూగలా అని దానికి పూర్వపక్షముంది. దాని రాద్ధాంత మెందుకు? మా సిద్ధాంత మేమిటంటే, వాండ్లంతా యిట్లాగిట్లావ్రాస్తే కవిత్వమవుతుందని కొండవీటి చాంతాళ్ళంటి వర్ణనలు చేశారు. కాని దాన్ని యిదమిత్థమని టూకీగా తేల్చలేక పొయ్యారు; ఎప్పటికీ తేల్చలేరు.

నే: మీదంతా చిత్రమండీ! మీకు కోపమొచ్చినా సరే—అట్లాగైతే మీ నిర్వచనోత్తర రామాయణావతారికలో నిట్లా గిట్లా గుండాలని మీరెందుకు రాసారు?

తి: ఓరి కాలాంతకుడా! మే మిది కవిత్వమని, యిట్లా గుండాలని రాసామా-మేమేదో కవిత్వం చెప్పబోతున్నాం, దానికి నియమాలు పెట్టుకున్నా మన్నామా? ఒకతూరి మళ్ళీ చదువుకో నీకే తెలుస్తుంది.

నే: (కొంచెమ్ముండి) ఔనండోయ్ క్షమించండి. అయితే ఆంధ్ర కవిత్వంలో తెలుగుపదాలెక్కువుండాలా, సంస్కృతపదా లెక్కువుండాలా?

తి: (ఆశ్చర్యంతో) ఆరిపిడుగా! తెలుగు పదాలేమిటి? సంస్కృతపదా లేమిటి? ఆంధ్ర కవిత్వంలో ఆంధ్రము వుండాలి. ఆంధ్ర మొక భాష. అయితే కొందరు తెలుగులు, కొందరు సంస్కృతాలు ఎక్కువ వాడుతారు. అది కవి అభిరుచిని వానికున్న వాణీని అనుసరిస్తుంది. నన్నయ్యకు సంస్కృతాలు వాణి; మాకు తెల్గులు వాణి: అందుచేత సంస్కృతాభిరుచిలో మే మాయనకు దీసిపోం.

నే: అలంకారాల విషయంలో దమ యుద్దేశమేమండీ? సంస్కృత కవిత్వంలో లాగా ప్రతి పద్యంలో అలంకారముండా లంటారా?

తి: మా ఉద్దేశం అలంకార విషయం సహజంగా నుండాలని: సంస్కృతంలోలాగా ప్రద్దాన్లో బెడితే ఒకొక్కపారి పట్టివొచ్చును; అట్లా లాకుండా చెప్పగలశక్తి మంతుడైన కవుంటే చెప్పొచ్చునని. ఇదుగో యివి చూడు:

క॥ నెట్టన, సభలో, బల్విర
కట్టెదుర, నరాతితనముగా కౌంతేయు, వా
రెట్టి తులువలో, ద్రోవది
నట్టుల పరచెడిరె! జూదమాడరె యెందున్.

గీ॥ ఓడివచ్చినాడనుద్ధతి నాకేల
యుడుకు మాని నివ యుర్వినేలు
గుఱ్ఱములును నేనుగులులేని బయలు నీ
తలనె కట్టుకొనుము ధర్మతనయ.

ఈ పద్యాల్లో భావాల్ను వజ్రాలు, వైడూర్యాలు తాపినట్లు అలంకారాలతికించి కూర్చవచ్చు: కాని ఉన్నపళంగా అవి అందంగా లేవూ? చప్పున మనస్సుకెక్కి యివి ఆహా! అనుపిస్తాయా, అ వ్వనుపిస్తాయా? అందుకనే మేం సాధ్యమైనంతవరకు మా రచనను సహజంగా నడిపించాం.

నే: చిత్తం. ఇందాకట్నుంచి చూస్తా; మా రచనా, రచనా అంటూరుగాని కవిత్వమన రేమండీ?

తి: ఎందుకోయీ ప్రశ్న? మాది కవిత్వమానో కాదో? అయితే వాల్మీకి వ్యాసుల్ది, కాళిదాసాది మహాకవుల్దీ కవిత్వమే మాదీ కవిత్వమే! అంతకీ గ్రౌందుకు? రచన మంటే చాలు. ఈ తలపు బాగా మనస్సుకుపట్టే గద్యలో శ్రీమదుభయకవిమిత్ర అని వాడుకున్నాం.

నే: ఎంత వినయమండీ! లోకమూరుకుంటుందా, కవి అనకుండా? కవిబ్రహ్మ అంది!

తి: అన్నీవోయ్! నే నెవణ్ణిలోకాన్ని వద్దండానికి?

నే: మీరు వ్యాసభారతాన్నెదట బెట్టుకుని చెప్పారా భారతకవిత్వం?

తి: ఎదటాలేదు, గిదటాలేదు. రాత్రుళ్లు వీలైనవరకు ఆ భారతం చదివేది. ఉదయ మను ష్ఠానం కాగానే,ఆ గ్రంథాపేక్ష లేకుండా ధారణ బలంతో మననమైన విషయాన్ని చెప్పేది. అదే మే మనుసరించిన పంథ.

నే: మీ కెక్కడ కోప మొస్తుందో అని భయపడ్తున్నా, ఎవరూ లేరుకదా అని యెన్నో అడుగుతున్నా. తమరు వ్యాస ఘట్టాల్నెగేసారేం.

తి: కోపమెందు కడుగు. తోచిన సమాధానమిస్తాం. ఆ ఘట్టాలు వ్యాసమూర్తి ముఖ్యాంశాలని మననార్హాలని పాండిత్యప్రకర్షావకాశాలని వాడివుంటారనుకున్నాం. మా కాడంబరం నెగటు. అవి లేకున్నా రస మొల్కదా అని అక్కడక్కడి వాట్ని వదిలేసాం. అంతేగాని వాటి ననువదించలేక కాదు. మా కెంతవరకూ పొడిమాటల్తో, నల్గురికి నచ్చే మాటల్తో భావాల్ను వర్ణించాలని వుంటుంది. ఆ అవధిచేత మే మాడంబరశూన్యుల మైనాం.

నే: తమరు కొత్తవృత్తాలూ, దార్లూ తొక్కలేదేం?

తి: నీవు బలే ప్రశ్న వేస్తున్నావోయ్. ఉన్నవిచాల్లే.మనుకు లేనివి మనకెందుకు? ఉన్నవాట్ని సరిగ్గా నడిపాం. ఒక్క కందపద్యం చూడు: దాన్ని సరిగ్గా నడిపాం! మా అనుభవం చెబ్తున్నాం.అది ఒక్కనడక నడుస్తుందా, ఒక్క పోకడ పోతుందా? దాన్ని నడిపిస్తుంటే మా కెట్లా వుండేదో యేం జెప్పం. శృంగారంలో మునిగి పోలిక తెద్దామన్నా ఆ అనుభవాని కందదు: కాబట్టి కండ్లురెండూ మూసి,పండ్లు బిగబట్టి, అట్లా వుండే దనాలి!! అట్లాగే మిగతా వృత్తాలూ. వాట్నన్నిటిని చక్కగా నడిపించాం గాబట్టా క్రొత్తవాట్ని సృష్టించడానికి. అదెట్లా వుంటుందంటే, నాకీ వున్న వేషం బాగుండ్లేదని తురకాళ్ల వేషం, తెల్లాళ్ళ వేషం వేసుకున్నట్లుంటుంది. మీ కాలంలో కొక్కొండాయన, గమకాని కనువైన సీసపద్యంకాదని, దానిపాదాని కింకొక్కగణం తగిలించి బంగారనే పద్యాన్ని సృష్టించిన ట్లుంటుంది!

నే: వాస్తవం. మరొక్కవిషయం. ఆంధ్ర కవుల్లోకల్లా గట్టివాడెవడో తాము నిర్ణయించి సెలవియ్యండి?

తి: (ముక్కుదగ్గిరికి వేలు బోనిచ్చి) ఆరి దుర్మార్గుడా! అడిగావ్, ఇంతసేపట్నుంచి అడగలేదేమీ అనుకుంటున్నాం! ఇదంతా మీకు సంక్రమించిది ఆ తెల్లాడి చదువు దురద. దురదబెట్టినవాడెంత పనున్నా గోక్కోడం మాననట్లు, తెలుసుకోవలసిం దెంతున్నా దాన్ని విడిచిపెట్టి, "అదెట్లా, యిదెట్లా; ఏదిగొప్ప, ఎవడు గొప్ప; ఏది మంచి, యేదేది చెడ్డ, ఏదేది" అని పల్లేని పని పెట్టుకోవడం మీ కాలంవాండ్లకు సహజమైంది. స్పష్టంతా అర్థమై ఆంధ్రకవుల్లో ఎవడు గొప్పో కనుక్కోవడమే కొదవైందా మీకు?

నే: కాదండీ, అట్లాంటివి పరిశోధించకుంటే తారతమ్యాలు తేలే దెట్లా?

తి: ఏమిటీ పరిశోధనా? దాన్నే దురదన్నాం. తారతమ్యా లేమిటి, వాటిని తేల్చడమేమిటి! ఆ తేల్చడానికి మే మెవళ్ళం. ఈ విషయాన్ని గురించిన తత్త్వం విప్పుతాంగాని, దాన్ని వాడుకుని నీవే తేల్చుకో. కొద్దిగొప్పలసలు పరిమాణభేదాలు. ఒక సందర్భంలో నీతో సృష్టిలో నిగ్గష్టమైన వస్తువు లేదన్నాం. కాబట్టి యెంత గొప్పలోనైనా కొద్ది వుంటుంది. యెంత కొద్దిలోనైనా గొప్ప వుంటుంది. ఈ సూత్రం కవులకుగూడా వర్తిస్తుంది. పది పద్యాలు వ్రాసినా, పెద్దగ్రంథం వ్రాసినా, వ్రాసేప్రయాస వినా, శక్తొకటే. సముద్రమంత గ్రంథం వ్రాసిన వాడికంటే ఒకొక్కసారి ఒక్కపద్యం వ్రాసే

(22 వ పేజీ చూడుడు)

# నారాయణ భట్టు

(6 వ పేజీ తరువాయి)

"నీ గాయము బాధ యెట్లున్నది?"

"మీ దర్శనముచే నా బాధ తెలియుటలేదు. సంఘారామ వైద్యశాలకు పంపిన నచ్చట సంధ్యావందనము సాధ్యమైయుండునా?"

వజ్జియ పెదవులపై చిరునవ్వువలె కొంచెము కనిపించెను. అతడు నవ్వు వృథచేయడు.

"కొంచెమవసర విషయములు ప్రసంగించుటకోపిక యున్నదా?"

"మీబోటి పెద్దల సన్నిధిలో లేని యోపికయు వచ్చును."

"నన్ను పూర్వ మెన్నడైన జూచిన స్మృతి యున్నదా?"

"ముప్పదేండ్లనాటి కాంచీపుర వృత్తాంతమేనా?"

"నా కుమారుడు నీ విషయము తరచుగా ప్రస్తావించుచుండును. ఈ ప్రచ్ఛన్న వేషమెందుకు వేసితివి, నారాయణా?"

నన్నె—నారాయణుడు-గాయమువంక నిర్దేశించి, "చూచితిరిగదా, మీ సమక్షములో జరిగినది! ఈ వేషము లేనిచో మీ దర్శనము సాధ్యపడియుండదు"

"నీ భార్యా పుత్రిక లెక్కడ? సురక్షితులేనా?"

"వారి నొక సంవత్సరముక్రిందట రామేశ్వర యాత్రకు పంపియుంటిని. దక్షిణయాత్రలు సేవించి భీమేశ్వర దర్శనార్థము వచ్చుచు నిప్పుడు మోటుపల్లి చేరియుందురు. నా వార్తాహరుని కొరకచ్చట నిరీక్షించుచుందురు."

"నిన్ను కొట్టినది రాజేంద్రదేవుడు కాదని యెరుగుదువా?"

"అతని వింటి బాణమే నన్ను గాయపరచినది."

"అంతకుముందు బ్రాహ్మణ్యములో పడిన బాణములు ఎవరు వేసినవి?"

"సందేహ మెందుకు? కామరాజపుత్రునివి! పాప మతనికి బ్రాహ్మణభక్తి లేకపోలేదు. ఆ రెండును నా ఒక్కనిపైపునకే వచ్చుచుండ రాజభటు డొకడు వేత్రముతో నేర్పుగా వారించినాడు"

"మరి మూడవది?"

"కామరాజపుత్రుడు ధనుర్విద్యా పారీణుడు. రెండుపర్యాయములును తన ప్రయత్నము విఫలముకాగా యువరాజును నేర్పుగా కదలించి సఫలీకృతమనోరథుడైనాడు. అతని కౌశల్యము మెచ్చుకొన దగినది. కాని విషబాణము నాకు తగులలేదు."

"ఆ రెండుబాణములును విష దిగ్ధము లనియే నాకు సంశయము కలదు. అవి పేటికలో పదిలము చేయించినాను. మరి నీ శత్రువులు నిన్ను గుర్తించిన తరువాత నీకీ మారువేష మెందుకు?"

"నాకును నట్లే తోచుచున్నది."

"కామునికి నీమీద విరోధ మేమిటి?"

"నాకును స్పష్టపడుటలేదు కాని, దూరమాలోచింపవలెను. నాపూర్వప్రభువు త్రైలోక్యమల్లదేవరలకు వారి రాజ్యము వదలి, నే నిచ్చటకు వచ్చుట సమ్మతము కాదు."

"నీభార్యాపుత్రికలును మోటుపల్లినుండి సుఖముగా నిక్కడికి చేర్పింతును. నీవుమాత్ర మొక యాత్రకు శీఘ్రకాలములో సిద్ధముగా నుండుట క్షేమకరము."

"మీ యిష్టము వచ్చినట్లే! కాని నేను మూడేళ్ళనుండి యమాత్యవృత్తి వదలి విద్యావ్యాసంగములో నిమగ్నుడనైయున్నాను. జీవితశేషము భగవద్ధ్యానముతో కావ్యపఠన రచనములతో వెళ్ళబుచ్చవలెనను నాశయము కలదు."

"ఈ గోదావరీ తీరముకంటె నందు కనుకూలించు ప్రదేశ మింకొకటిలేదు."

"ఆ యాశతోడనే యింత దూరము వచ్చితిని. క్షమింపుడు! అమాత్యవృత్తి వదలి కేవల బ్రాహ్మణ్యమే ఆశ్రయింపవలెనని నిశ్చయించుకొంటిని."

"అందు కభ్యంతర మింపేదు. శ్రీరామునకు విశ్వామిత్రునివలె నీవు వెంటనున్న జాలును."

"అంత పెద్దలతో నాకు పోలిక సిగ్గుగానున్నది. విషయ మేమిటి?"

"చక్రకూట మెరుగుదువా?"

"భ్రమరకూటముకూడ నెరుగుదును ప్రెగడా!"

"ధారావర్షుని నెరుగుదువా?"

నన్నె చిరునవ్వు నవ్వెను. "మధురాంతక దేవుని, ఆతని పట్టమహిషి నాగల మహాదేవిని కూడ నెరుగుదును. అచ్చట రాజమాన్యుడగు మేడిపాత్రుడను బ్రాహ్మణుడు మీ కుమారునికిగూడ సహాధ్యాయుడు" అనెను.

"చక్రకూట ప్రయాణమునకు ఎన్నాళ్ళలో సిద్ధము కాగలవు?"

"వారము దినములలో!"

"అంత తొందరలేదు. నీవు గాయము త్వరగా నయము చేసికొనవలెను."

"చిత్తము, కాని, నా యనుచరు డొకడు ఏకాదశిరాత్రినుండి కనబడుటలేదు. పారశీక తైల వర్తకులపై నభియోగములో నాతడు ప్రథమ సాక్షి!"

"అతని పేరు పొన్న?"

"అవును."

"అతడు స్థూలకాయుడా?"

"అవును."

"సంఘారామముల్లో నతని వా రెవరైన నున్నారా?"

"ఏమి చెప్పను ప్రెగడా! జేతారినాథు డాతని పరమశత్రువు."

"సుజాత ఎవరు?"

"ఆ పే రెరుగనుగాని పొన్నభార్య, భర్తను వదలి సంఘారామములో నుపాసకిగా నున్నది!"

"మంచిది. ఈ రాత్రి తెల్లవారు వరకు పొన్న జీవించియున్నచో నతనిని భద్రపరుపగలను."

నారాయణభట్టును మరల మరల విశ్రాంతి తీసికొనుమని యాదరముతో చెప్పి, మరియు "తప్పని సరియై పలుకరింపవలసి వచ్చినది. యువరాజుపై బ్రహ్మహత్య చేసినా డని యపనింద వచ్చినది. అది తొలగించుట యెట్లో తోపకున్నది" యనుచు, నాదరముతో వజ్జియ నన్నెనారాయణుని దేహము స్పృశించి నిష్క్రమించెను. నారాయణుడును వెంటనే కన్నులు మూసికొని నిద్రించుచుండెనో, ఆలోచనానిమగ్నుడయ్యెనో తెలియకుండ నుండెను.

—————

# తిక్కన సోమయాజి

(19-వ పేజీ తరువాయి)

ఘను డనుపించుకోవచ్చు. ఏదో శక్తి లేకపోతే అసలు ఎట్లాటిదైనా సరే ఒక్క గ్రంథాన్ని రాయలేడు. కావాల్నని నీ వెందుకూపనికిరాని గ్రంథా న్నొకదాన్ని రాయిచూస్తాం. కాబట్టి ప్రతి రచయితకు ఏదోశక్తి వుంటుంది. రసికుడు దాన్ని గ్రహించి ఆనందించడం న్యాయంగాని, ఇది చిన్న, ఇది పెద్ద, ఇది కొద్ది, ఇది గొప్ప అనుకోడం వృథా ప్రయాస. ఎందుకంటే ఇట్లాటి నిర్ణయం మన మెంత వద్దన్నా మన అభిరుచి ననుసరించకపోదు. నీ అభిరుచే మంచిదని నీవెన్ని గుండెల్తో ననగలవ్? కాబట్టి ప్రతివాడూ గట్టివాడే ననుకొని చెప్పేదాన్లో నిగ్గు గ్రహించి, సృష్టిలోనున్న మహావిషయా లర్థం చేసుకోడానికి యత్నించడం మంచిదని, యిహ పరలోక సాధకమని మామతం. అందుకనే మా నన్నయ్యా, మేమూ కవిస్తోత్రం లేకుండానే చెప్పుకుపోయినాం. దాన్ని చూచన్నా నేర్చుకోలేదటయ్యా మీరంతా!

నే: అదేమండీ, నన్నయ్యగారు వాల్మీకి వ్యాసుల స్తోత్రం చేయలా? మీరు వ్యాసుణ్ణి నన్నయ్యను స్తోత్రం చెయ్యలా?

తి: ఆహా, ఏం అందంగా చదువుకున్నావోయ్! వాల్మీకి వ్యాసులు పూజార్హులు కాబట్టి నన్నయ్యగారు, మొదటాయన్ను భక్తితలుస్తూ, రెండో ఆయన్ను కొలుస్తూ వ్రాతకు దిగారు. ఆ పద్యాల్లో వారికున్న లక్షణాలు వర్ణించాడు. అవి వారికి లేవనే దెవరు? పైగా వార్ని తలుచుకుంటే కవితోద్రేకం కలుగుతుందనీ వాక్కొన్నారు. ఉన్నదున్నట్లు చెప్పడం స్తోత్ర పాఠం గాదు. ఇక మే మేం జేసామో చూడు: మహానుభావుడు వ్యాసుడు భారతాన్ని వ్రాసారు. ఆంధ్రకవిత్వ విశారదుడు నన్నయభట్టు దాన్లో మూడు పర్వాలు వ్రాసారన్నాం. దీన్లో స్తోత్రం లేదు, వారి మహత్వ నిర్వచనంతప్ప.

నే: అల్లాగాండి! మహత్వ నిర్వచనం స్తోత్రం కాదాండి.

తి: ఔరా నీవు జగ కొంటెవులాగున్నావు. స్తోత్ర శబ్దాన్ని అంతా అనుకునే 'నీ వింద్రుడా, చంద్రుడా నీవు నాకు కవిత్వభిక్ష పెట్టు' అన్న అర్థంలో ప్రయోగించలేదటున్నాం.

నే: మరొకసందేహం. మీకు బొత్తుగా గర్వంలేదేమండీ? మిగతావాండ్లంతా కరుస్తాం, కోస్తాం, మా కెదు రేదని యెగిరిపడితే మీ రెక్కడా అట్లా గన్లేదు సరికదా, ఉత్తరరామాయణంలో మా తాతగారైన మంత్రి భాస్కరుణ్ణి తలచుకునైనా కృతిని మన్నిస్తారన్నారు భారతంలో...

తి: (అడ్డంతగిలి) చెప్పలా కొంటెవనీ! 'దాన్లో వ్యంగ్యంగా యిమిడుండలేదా, భారతంలో—

"కావున భారతామృతము
కర్ణపుటంబుల నార గ్రోలి యాంధ్రావలి మోదమును బొరయు
నట్లుగ...............
.....................
......మహాకవిత్వ దీక్షావిధి బూని పద్యముల
గద్యములన్ రచియించెదన్..."

అనడంలో వ్యంగ్యంలేదా, వాటికి పునాది గర్వంగాదా, అని ధ్వనిస్తున్నావు. ఏంకైయ్యమన్నావ్. వ్రాస్తూంటే అట్లావచ్చాయా రెండు. ఈ మాత్రమేకదా అని వాటి జోలి కెళ్ళలా.


నే: (నమస్కరిస్తూ) అబ్బే అట్లా ధ్వనించడానికి నే నెంతవాణ్ణయ్యా! తమయెత్తు కదొకలెక్కా అని, తమ వినయాన్ని నిరూపిస్తున్నా. మీ నిగర్వాని కుభయకవిమిత్రే చాలు. చివర శంక; నన్నయ్యగారి కవిత్వం బాగుంటుందా, మీది బాగుంటుందా?

తి: (లేస్తూ) మళ్ళీ మొదటికొచ్చావ్! నీకే బాగాచదువుకొని తేల్చుకో. వేళై ది;మధ్యాహ్న సంధ్యావందనాద్యనుష్ఠానానికి ఇంటి కెళ్దాం రా. (వెళ్ళుతూ దార్లో) మాలో మాకు హెచ్చు తగ్గు లేమిటోయ్! ఇదంతా మీ యింగ్లీషు దురదని యిదివర కంటినిగా. మా అదృష్టంవల్ల మీ కాలములో లేకపోయినాం గాని, వుండుంటే మా ముగ్గురికి ఆంధ్రలోకంలో మూడు పక్షాలు బయల్దేరకపోయినాయా? మా వాడెక్కువ, మా వాడెక్కువా అని మూడు పక్షాలూ దెబ్బలాడకపోయినాయా? మీ కందరికి పుణ్య ముంటుంది గాని హెచ్చుతగ్గు లెక్క డెక్కడ నిర్ణయించుకొన్నా, అన్నదమ్ములవలె నున్న మా ముగ్గురిలో మటుకు నిర్ణయానికి రానీకండి. ఏదో శాంతంగా కాలక్షేపం చేస్తున్నాం...

(అంటూ, యేదేదో మాట్లాడుతూ నిష్క్ర.)

—————


## యుద్ధానికి పూర్వపు దరలకన్న తక్కువ



స్విస్ మేడ్. సరిగా టైంచూపును. ప్రతీదీ 8 ఏళ్లు గ్యారంటి. గళ్లు అమర్చబడినది

| | |
|---|---|
| గుండ్రం లేక చతురం క్రోమియంకేసు | రు. 20/8 |
| ,, ,, మేలిరకం | రు. 25/- |
| ఖిల్లపరుపు ఆకారం క్రోమియంకేసు | రు. 30/- |
| ,, మేలిరకం | రు. 38/- |
| రోల్డుగోల్డు (10 సం॥ గ్యారంటి) | రు. 55/- |
| రెక్టాంగ్యులర్. టాను. వంపుగలది | |
| బ్రైట్ క్రోమియం కేసు | రు. 42/- |
| రోల్డుగోల్డు (10 సం॥ గ్యారంటి) | రు. 60/- |
| 15 రాళ్ళ రోల్డుగోల్డు | రు. 90/- |

అలారం టైంపీసు

ధర రు. 18/-, రు. 22/-మేలిరకం రు. 25/-
బిగ బెన్ రు. 45/- పోస్టేజి అదనము

H. DAVID & CO.,
Post Box No. 11419, CALCUTTA.



## కుష్టు * బొల్లి

వగైరా మేహమచ్చలు, సెగ, సవాయివ్యాధులకు, గ్యారంటీచికిత్స క్యాటలాగు ఉచితం. జీ.వి. రెడ్డి ప్రొప్రయిటరు. బి. రెడ్డి అండ్ కో, (రిజిష్టర్డు) గోపాలపురం. తూర్పుగోదావరిజిల్లా.



ధర ప్రకటన

# WOODWARD'S "GRIPE WATER"

ఉడ్‌వర్డ్స్ గ్రైప్ వాటరుయొక్క సరియైన చిల్లరధర ఈక్రింద జెప్పబడిన విధముగానున్నది.

సీసా ఒక్కంటికి 2 రూపాయలు

(అక్కడక్కడ అమలులోనున్న స్థానిక సుంకములను ఈ ధరకు జేర్చుకొనవలెను)

దీనికంటె ఎక్కువగా నివ్వకండి

మీరు ఉడ్‌వర్డ్స్ గ్రైప్ వాటరును కొనునపుడు



ఈ ట్రేడ్ మార్క్ కొరకు ప్రతి సీసామీద చూడండి

దీనితో పోలినవియుంటాయి, జాగ్రత!

WW. 1-111 TL W. WOODWARD LTD., LONDON, ENGLAND